భార్యను హతమార్చిన భర్త

కృష్ణవేణి(ఫైల్)

మలక్‌పేట, మార్చి 10: మద్యం మత్తులో భార్యతో గొడవ పడిన భర్త, అర్ధ రాత్రి నిద్రిస్తున్న భార్య ముఖంపై పారతో దాడి చేసి దారుణంగా హతమార్చాడు. ఈ ఘటన మలక్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని శాలివాహనన గర్‌లో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. మహబూబ్‌నగర్‌కు చెందిన వెంకటేశ్, కృష్ణవేణి దంపతులు. జీవనోపాధి కోసం నగరానికి వచ్చి.. శాలివాహననగర్‌లోని నారాయణి గోసేవా సదన్ ఆవరణలో గుడిసెల్లో నివాసముంటున్నారు. వెంకటేశ్ కూలీ పనులు చేస్తుండగా, కృష్ణవేణి గోశాలలో వాచ్‌మన్‌గా పనిచేస్తున్నారు. అయితే, మద్యానికి బానిసైన వెంకటేశ్ నిత్యం తాగొచ్చి భార్యను వేధిస్తున్నాడు. కాగా, శనివారం రాత్రి తాగివచ్చిన వెంకటేశ్ భార్యతో గొడవపడ్డాడు. అర్ధరాత్రి సమయంలో నిద్రిస్తున్న భార్య ముఖంపై పారతో దాడిచేసి, గొంతు నరకడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. ఆ తర్వాత నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడు. వాచ్‌మన్ కనిపించకపోవడంతో గోశాల నిర్వాహకులు గుడిసె వద్దకు వెళ్లి చూడగా.. కృష్ణవేణి రక్తపు మడుగులో విగత జీవిలా పడి ఉంది. వెంటనే పోలీసులకు సమాచారమిచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. పరారీలో ఉన్న నిందితుడి కోసం గాలిస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

సాయంత్రం ఆరయ్యిందంటే..!

ఆ రూట్లలో వెళ్లాలంటే నరకమే

- పోకిరీల తిష్ట- మహిళలపై సెటైర్లు
- ట్రాఫిక్ రద్దీతో సామాన్యుల ఇక్కట్లు
- రాచకొండలో మద్యం దుకాణాల వద్ద ఆగమాగం

సిటీబ్యూరో, మార్చి 10 (నమస్తే తెలంగాణ): రోడ్లపై మహిళలను వేధించినా పట్టించుకునే వారు లేరు.. మద్యం దుకాణాల ముందు సాయంత్రం ఆరు అయ్యిందంటే చాలు.. వాహనాలు పార్కు చేసి, రోడ్లు బ్లాక్ చేస్తున్నా కనీస చర్యలు తీసుకోకపోవడంతో పోకిరీలు, మందుబాబుల ఆగడాలు మితి మీరిపోతున్నాయి. రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇలాంటి పరిస్థితి మరింత ఎక్కువగా ఉంది. సాయంత్రం అయ్యిందంటే చాలు.. మద్యం దుకాణాల వద్ద వాహనాలు బారులు తీరి ఉండటం.. మందు బాబులతో ఆ ప్రాంతమంతా కిక్కిరిసి ఉంటుంది. మందు బాబులు తిష్టవేసే ఆ ప్రాంతం నుంచి మహిళలు నడుచుకుంటూ వెళ్లాలంటే ఇంకేముందు ఇష్టానుసారంగా కామెంట్ చేస్తూ, అసభ్యంగా ప్రవర్తిస్తున్నారు. విధులు నిర్వహించాల్సిన పెట్రోలింగ్ సిబ్బంది ఎక్కడా కనిపించరు.. ఈవ్‌టీజింగ్‌ను అరికట్టాల్సిన షీ టీమ్స్ ఉన్నాయో.. లేదో అన్నట్లుగానే వారి పరిస్థితి కనిపిస్తుంది. ట్రాఫిక్ పోలీసులు సర్వీస్‌రోడ్లు, మెయిన్ రోడ్ల వైపు చూడరు. మహిళలు, సామాన్య వాహనదారులు ప్రతినిత్యం ఇబ్బందులు పడుతున్నా.. పోలీసులు మాత్రం పట్టించుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి.

నెలవారీగా మామూళ్లతోనే..!

మద్యం దుకాణాల వద్ద ట్రాఫిక్ ఇబ్బందులు, శాంతి భద్రతలకు సంబంధించిన సమస్యలు అప్పుడప్పుడు వస్తూ.. ఉంటాయి. రాత్రి దుకాణాలు మూసే సమయంలో చూసీ చూడనట్లుగా ఉండేందుకు.. ఆయా మద్యం దుకాణాల యాజమాన్యాలు స్థానిక పోలీసులతో నెలవారీగా మామూళ్ల ఒప్పందాలు చేసుకుంటారనే ఆరోపణలు ఉన్నాయి. సాయంత్రం ఆరు గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు మద్యం దుకాణాలకు గిరాకీ ఉంటుంది. ఆ సమయంలో ట్రాఫిక్ పోలీసులు ఒకసారి అలా వెళ్లి.. చూసి చూడనట్లు రౌండ్ కొట్టేసి వెళ్తుంటారు. ఆ తరువాత అటూ వైపు చూడరు. శాంతి భద్రతల పోలీసులు పెట్రోలింగ్ వాహనాలు కూడా అటు వైపు వెళ్లవు. అలాగే, రాత్రి 11 గంటల తరువాత కూడా పెట్రోలింగ్ వాహనాలు అటుగా వెళ్లినా.. చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు.

కనిపించని షీ టీమ్స్..!

బస్టాండ్లు, మెట్రో స్టేషన్లకు సమీపంలో ఉండే మద్యం దుకాణాల వద్ద సాయంత్రం నుంచి రాత్రి వరకు రద్దీ ఎక్కువగా ఉంటుంది. అటు నుంచి కాలనీవాసులు, విద్యార్థులు, ఉద్యోగులు నడుచుకుంటూ వెళ్లాలంటే ఇబ్బందులు ఎదుర్కొంటుంటారు. కొన్నిచోట్ల రోడ్ల మధ్యనే మద్యం బాటిళ్లతో పోకిరీలు హంగామా చేస్తుంటారు. అటు వెళ్లేవారిని సూటిపోటీ మాటలు, వెకిలి చేష్టలతో ఇబ్బందులు గురిచేస్తుంటారు. అయితే, ఉద్యోగులు, విద్యార్థులు, మహిళలు సాయంత్రం వేళల్లో బయటకు వచ్చి.. తిరిగి సర్వీస్ రోడ్ల నుంచి వెళ్లాలంటే భయపడాల్సి వస్తున్నది. అయితే, షీ టీమ్స్ మాత్రం ఇటూ వైపు కన్నెత్తి చూడటం లేదనే విమర్శలు ఉన్నాయి.

చైతన్యపురి ఠాణా పరిధిలో ఒక వైన్ షాప్ వద్ద సర్వీస్‌రోడ్డులో ట్రాఫిక్ రద్దీ

కొన్ని ఘటనలు..!

- సరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మెట్రో స్టేషన్‌కు సమీపంలో ఉన్న రెండు మద్యం దుకాణాల వద్ద సాయంత్రం అయ్యిందంటే సర్వీస్ రోడ్లన్నీ బ్లాక్ అవుతాయి. పరిసర ప్రాంతాల్లో ఉండే ఉమెన్ హాస్టళ్లు, కాలనీలకు వెళ్లేవారు, సినిమాలకు, షాపింగ్స్‌కు వెళ్లే వారితో రద్దీగా ఉంటుంది. అయితే, అక్కడ మహిళలను ఈవ్‌టీజింగ్ చేస్తూ పోకిరీలు తిష్ట వేస్తుంటారు. పుట్‌పాత్‌పై టిఫిన్ సెంటర్లుంటాయి. అక్కడికి కూడా ఫ్యామిలీతో వస్తుంటారు. అలాంటి వారిని సైతం వదిలిపెట్టడం లేదు. అలాగే, కర్మన్‌ఘాట్ ప్రాంతంలోనూ ఇదే పరిస్థితి ఉంది.
- చైతన్యపురి పోలీస్‌స్టేషన్ పరిధిలోని బస్టాండ్ సమీపంలో ఉండే మద్యం దుకాణం వద్ద సర్వీస్ రోడ్లు బ్లాక్ అయి ఉంటాయి. ఇక్కడి బస్టాపులో ఆగాలంటేనే మహిళలు ఇబ్బంది పడుతున్నారు.
- ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని చిలుకానగర్, రామంతాపూర్ ప్రాంతాల్లో ఉన్న మద్యం దుకాణాల వద్ద రోడ్లను బ్లాక్‌చేసి, వాహనాలను పార్కింగ్ చేస్తుంటారు. అటు నుంచి రాకపోకలు సాగించే వారు భయం భయంగా అక్కడి నుంచి వెళ్లాల్సి ఉంటుంది.
- నేరేడ్‌మెట్ ఠాణా పరిధిలోని వినాయక్ నగర్ చౌరస్తా ప్రాంతంలో ఉన్న ఒక మద్యం దుకాణం వద్ద ట్రాఫిక్ రోడ్డు పైనే ఆగిపోతుంది. దీంతో సామాన్య ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.
- మల్కాజిగిరి ఠాణా పరిధిలోని చౌరస్తా వద్ద ఉన్న మద్యం దుకాణంతో ట్రాఫిక్ ఇబ్బందులను ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్నారు. కమిషనరేట్‌లోని అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఎదో ఓ మద్యం దుకాణం వద్ద ఇలాంటి పరిస్థితి నిత్యం కనిపిస్తుంది.

రిఫ్లెక్టివ్ స్టిక్కర్లపై ఆర్టీఏ ప్రత్యేక డ్రైవ్

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

సిటీబ్యూరో, మార్చి 10 (నమస్తే తెలంగాణ): 'ప్రయాణం ప్రమాదం కాకూడదు.. సురక్షిత ప్రయాణమే ప్రాణాలను నిలబెడుతుంది.. రోడ్డు నిబంధనలు పాటిస్తేనే మనతో పాటు ఎదురుగా వచ్చే ప్రయాణికులు క్షేమంగా ఉంటారు.. వాహనాలకు రిఫ్లెక్టివ్ స్టిక్కర్లు అమర్చుకోండి.. ప్రమాదాలకు దూరంగా ఉండండి..'' అని ఆర్టీఏ అధికారులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నారు. రాత్రివేళల్లో అతివేగంతో ప్రమాదాలు బారిన పడి.. ప్రాణాలు కోల్పోతున్న ఘటనల దృష్ట్యా ఆర్టీఏ, ట్రాఫిక్ పోలీసులు అప్రమత్తమయ్యారు. ప్రమాదాలకు గల కారణాలను విశ్లేషించారు. చాలా వరకు రహదారులపై వాహనాలు వేగంగా వెళుతుంటాయి. ఈ సమయంలో దగ్గరికి వెళ్లే వరకు మరో వాహనం ముందుందనే విషయం తెలియడం లేదు. ఈ పరిస్థితుల్లో వాహనాన్ని తప్పించబోయి డివైడర్లకు ఢీకొట్టడం లేదా.. ఎదురుగా ఉన్న వాహనాన్ని అదే స్పీడ్‌తో ఢీ కొట్టడం వంటివి జరుగుతున్నాయని అధికారులు చెబుతున్నారు. అందులో భాగంగానే వాహనాలకు రిఫ్లెక్టివ్ స్టిక్కర్లు అంటించడం తప్పనిసరి చేశారు.

హైవేలు.. ఓఆర్ఆర్‌పై..

హైవేలు, ఓఆర్ఆర్‌పై రోడ్డు ప్రమాదాల నివారణకు ఆర్టీఏ ఈ కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యంగా వెహికిల్స్‌కు వెనుకగానీ, పక్కల కానీ రిఫ్లెక్టివ్ స్టిక్కర్లు అంటించాలని అధికారులు అవగాహన కల్పిస్తున్నారు. ఈ స్టిక్కర్లను వెనుకాల, ఇరువైపులా అంటిస్తే వెనుక నుంచే వచ్చే వాహనాలకు చాలా సులభంగా ముందున్న వాహనం తెలిసి.. ప్రమాదాలు తగ్గుతాయని అధికారులు తెలిపారు. నగరంలో వాహనాలకు రిఫ్లెక్టివ్ స్టిక్కర్లు అంటించాలని అధికారులు వాహనదారులకు అవగాహన కల్పించడానికి ప్రత్యేక డ్రైవ్‌లు ఏర్పాటు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థి దుర్మరణం

సాయి లోకేశ్ (ఫైల్)

బంజారాహిల్స్, మార్చి 10: రోడ్డు ప్రమాదంలో పదో తరగతి విద్యార్థి మృతి చెందాడు. ఈ ఘటన బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. బోరబండ ప్రాంతానికి చెందిన భరణి సాయిలోకేశ్ (15) స్థానిక ప్రైవేటు పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. ఈ నెల 18 నుంచి పరీక్షలు ఉండటంతో అతడు ఇంటి వద్దే ఉండి చదువుకుంటున్నాడు. ఆదివారం ఉదయం ఆరు గంటల సమయంలో సరదాగా స్నేహితులతో కలిసి రెండు బైక్‌లపై కేబీఆర్ పార్క్‌కు బయలుదేరారు. బంజారాహిల్స్ రోడ్ నం. 3, టీవీ 9 చౌరస్తా నుంచి కేబీఆర్ పార్కు వైపు వెళ్తూ.. సిగ్నల్ వద్ద బైక్ అదుపుతప్పింది. దీంతో బైక్ నడిపిస్తున్న లోకేశ్ ఎగిరి కరెంట్ స్తంభానికి ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. స్నేహితులు బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. అక్కడికి వచ్చిన పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

BORE WELLS

★శ్రీ వెంకటేశ్వర బోర్‌వెల్స్: 4 1/2 - 800 Fts., 6 1/2 - 2000 Fts., రీబోర్ & ఫ్లషింగ్ రీజనబుల్ ప్రైస్. సంప్ర: శ్రీనివాస్‌రెడ్డి, ఫోన్: 9000193999, 90002 93999. NT-313891

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-319968

PEST CONTROL

★చెదలు, బొద్దింకలు నివారణ. న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-319766

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-319987

TRAINING

★Acting Training Classes @ Film Nagar. Age: 16 years to 45 years. House wifes also can join. Film Nagar, Jubilee Hills, Hyderabad. Call: 9063634534. NT-328301

TOURS & TRAVELS

★మహాదేవ టూర్స్: ప్రతినెల కాశీ యాత్ర, 11/04 - కామాఖ్య; ★12/05, 26/05 - చార్‌ధామ్; ★02/07, 16/07 - నవదేవి అమర్‌నాథ్; ★25/04 - ముక్తినాథ్; ★11/04 - రామేశ్వరం @ 9908844377. NT-311964

PLOT FOR SALE

★షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఔట్‌లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో, 0% ఇంట్రెస్టుతో, 20 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, ఫ్రీ సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027. NT-319836

★కేవలం 6 లక్షలకే ప్లాటు శ్రీగంధం చెట్లతోపాటు. కేవలం 8.50 లక్షల ప్లాటుతో ప్రతినెల రూ. 12,000/- రెంటు నెలకు. 7893397527. NT-311590

★Plot for Sale Bhongir, Rajapeta Gandhamala, Mahabubnagar Bothpur, HMDA, YTDA DTCP, Farm Sites. EMI Avl. 9392333567 1 Week only. NT-320385

యాదాద్రి To భద్రాచలం హైవే

★వరంగల్ హైవే భువనగిరి మండల్ HMDA లిమిట్స్‌లో గ॥కే॥ 4,499/- నియర్ 100 Ft. బస్ రోడ్, 16 మలబార్ మొక్కలతో, 24/7 సెక్యూరిటీ కాంపౌండ్‌వాల్, 5 గ్రా॥ Gold ఫ్రీ. ల॥ ఆఫర్: 7989909529. NT-320387

లాంచింగ్ ఆఫర్

★బెంగుళూరు హైవే DTCP అప్రూవ్డ్ కేవలం: రూ. 9,999/-, వరంగల్ హైవే: రూ. 5,500/- & ఫాంప్లాట్లు: రూ. 2,500/-. మీ పిల్లల బంగారు భవిష్యత్తుకై సంప్ర: 9666703666. NT-320384

LAND FOR SALE

★హైదరాబాద్ నుండి నర్సాపూర్ హైవేలో కౌడిపల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ ఫార్మ్ ల్యాండ్‌లో గజం కేవలం 3 వేలకే. స్పాట్ రిజిస్ట్రేషన్ చేయబడును. మార్కెటింగ్ టీం కావలెను. Ph: +91 9030591797. NT-311558

HMDA PLOTS

★వరంగల్ హైవే భువనగిరిలో HMDA & RERA Rs. 14,000/-, వంగపల్లిలో DTCP Resorts సౌకర్యంతో Rs. 11,000/-, జనగాంలో DTCP 6,000/-. స్పాట్ రిజిస్ట్రేషన్. 8464919899. NT-319744

FLAT FOR SALE

★Ready to Move: Hayathnagar Near Vijayawada Highway Beside Bus Stop Sup. Luxurious 3BHK Flats, 2 Side 30' Rd. Ph: 9247326642 / 9849801477. NT-327956

★Flat for Sale 3BHK West Facing, 1400 Sft. Luxury Flat, Very Prime Location, 5th Floor, Fully Furnished, 24 hrs. Water, Lift, Car Parking @ Karmanghat. Ph: 7989431204. NT-328303

★Luxury 2BHK Flats upto 1000 Sft. all Amenities. Sri Balaji Nilayam, Near Srikara Hospital, Peerzadiguda. 9848011755 / 9912211755. NT-319480

★Saleem Nagar Deluxe Furnished Flat for Sale in 1st Floor also 2 Deluxe Flats in Fifth Floor. Cont: 9247531835. NT-319481

HOUSE FOR SALE

★కేవలం 39.50 లక్షలకే INDP. కలెక్టరేట్ రోడ్, మంగళ్‌పల్లి, ORR సాగర్ రోడ్. 7893397527. NT-311537

WANTED

jobs Apply Now!

★Sales and Marketing for Branded Refractory Products. Qualification: Ceramic Engineering. Experience: Min. 2 years. Location: Hyderabad. Contact: 8667441404 / 9790007121. Mail id: babu@sriappenterprises.com NT-311640

★సెక్యూరిటీ గార్డ్ M/F ASO, కంప్యూటర్ ఆపరేటర్, హౌస్‌కీపింగ్, ఆఫీస్ బాయ్, ఎక్స్ సర్వీస్‌మెన్, సెక్యూరిటీ గార్డ్స్ మియాపూర్. రూమ్ ఫ్రీ. 15-30 వేలు, ఏజ్: 50 ఇయర్స్ లోపు. All ఏరియాస్. ఫోన్: 9030121804. NT-313895

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073. NT-311806-All

FIELD SUPPORT ENGINEERS

★Hiring: Jetking Technologies (Ameerpet & Kukatpally) Field Support Engineers. Qlf: 10+2 H/W Related Course on Laptop and Desktops, Exp: 6m + above. Sal: 21K + Insu + Allow, Bike Must + Valid Licence. Contact: 9505342949, 9346968427. NT-319769

టైలర్స్ & కట్టింగ్ మాస్టర్స్

★యూనిఫామ్స్ స్టిచ్చింగ్ చేయుటకు అర్జెంటుగా "టైలర్స్" మరియు ''కట్టింగ్ మాస్టర్స్'' కావలెను. మంచి రేటు ఇవ్వబడును. CMK యూనిఫామ్స్, న్యూ మారుతినగర్, కొత్తపేట్. ఫోన్: 9346127174, 9393109500. NT-319751

CHANGE OF NAME

★I, Parul, W/o. Manish Kumar, R/o. M603, Aparna Cyberzon, Hyderabad, Telangana-500019, state that my correct name is PARUL, but in office records like AADHAR & PAN Cards, it/'s recorded as PARUL SINGH. I declare that the names PARUL & PARUL SINGH belongs to one and the same person, me. NT-32940

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/- Cell: 9848077857

అమీర్‌పేట్, పేరేడ్‌పల్లి : 9182777126 | దిల్‌సుఖ్‌నగర్ : 9182777805 | చర్లపల్లి, సికింద్రాబాద్ : 9182777202 | ఉప్పల్, తార్నాక : 9182777806 | బి.ఎన్.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204 | మల్కాజిగిరి, E.C.I.L. : 9182777125 | L.B.నగర్, వనస్థలిపురం : 9182777209 | కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

ఎలాంటి అర్హత లేకుండా.. మెడికల్ దుకాణం నిర్వహణ

- నిబంధనలకు విరుద్ధంగా మందుల విక్రయాలు
- నిర్వాహకుడు సహా మరో ఇద్దరి అరెస్ట్

సిటీబ్యూరో, మార్చి 10 (నమస్తే తెలంగాణ): ఇతరుల పేరుతో లైసెన్స్ పొంది.. మెడికల్ దుకాణం నిర్వహించడమే కాకుండా, నిబంధనలకు విరుద్ధంగా మందులు విక్రయిస్తున్న నిర్వాహకుడిని, అతడికి సహకరిస్తున్న మరో ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. టాస్క్‌ఫోర్స్ డీసీపీ రష్మి పెర్మాల్ కథనం ప్రకారం.. మారేడ్‌పల్లికి చెందిన ముతా కిశోర్ కుమార్ 20 ఏండ్లుగా సికింద్రాబాద్ రసూల్‌పురాలో మహావీర్ మెడికల్ షాప్ పేరుతో మందుల దుకాణం నిర్వహిస్తున్నాడు. అతడికి ఎలాంటి అర్హతలు లేవు. మెడికల్ ఫీల్డ్‌పై అవగాహన లేదు. అయితే, అవినాశ్ బొల్లినేని అనే వ్యక్తి పేరుతో ఉన్న మందుల దుకాణాన్ని కిశోర్ కుమార్ నిర్వహిస్తున్నాడు. ఇందులో హెచ్1లో షెడ్యూల్డ్ చేసిన డ్రగ్ నిట్రావెట్, తదితర దగ్గు మందులను వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా, అతడి సహాయకుడు ముస్లం రాజ్‌తో కలిసి ఎక్కువ ధరకు విక్రయిస్తున్నాడు. కిశోర్‌ను అదుపులోకి తీసుకొని విచారించడంతో మెడికల్ రిప్రజెంటటివ్‌గా పనిచేసే రమేశ్ గౌడ్ తమకు విక్రయిస్తున్నాడని వెల్లడించారు. రమేశ్‌ను అదుపులోకి తీసుకొని విచారించగా.. నకిలీ బిల్లులతో పీఎస్ గ్లోబల్ ఏజెన్సీ వద్ద నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి, కిశోర్‌కు విక్రయిస్తున్నట్లు వెల్లడించాడు. దీంతో కిశోర్, ముస్లం రాజు, రమేశ్‌ను పోలీసులు అరెస్టు చేశారు.

దుకాణం రిజిస్ట్రేషన్‌లో పేరున్న బోలిశెట్టి అవినాశ్ పరారీలో ఉన్నట్లు డీసీపీ వెల్లడించారు. నిందితుల వద్ద నుంచి రూ.45 వేల విలువైన దగ్గు మందు టానిక్‌లు, వివిధ ఇంజెక్షన్లు, ట్యాబ్లెట్లను స్వాధీనం చేసుకున్నారు.

వాహనాల తనిఖీలు..

పట్టుబడ్డ నగదు, బంగారు ఆభరణాలు

వివరాలు వెల్లడిస్తున్న ఎస్ఆర్ నగర్ డివిజన్ ఏసీపీ పి.వెంకటరమణ, ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్‌రెడ్డి

వెంగళరావునగర్, మార్చి 10: రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో చేపట్టిన వాహనాల తనిఖీల్లో ఓ ద్విచక్ర వాహనంలో తరలిస్తున్న రూ.10,78,885 నగదు, బంగారు, వెండి ఆభరణాలను ఎస్ఆర్ నగర్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఆర్ నగర్ పోలీసు స్టేషన్‌లో ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ పి.వెంకటరమణ, ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్‌రెడ్డి వివరాలను వెల్లడించారు. ఎస్ఆర్‌నగర్ పోలీసులు ఆదివారం మధ్యాహ్నం ఎర్రగడ్డలో ఏర్పాటు చేసిన పోలీసు చెక్‌పోస్టు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా.. హఫీజ్‌పేట నుంచి సికింద్రాబాద్ వైపు వెళ్తున్న మహేంద్రకుమార్ (38) అనే వ్యాపారి ద్విచక్ర వాహనాన్ని తనిఖీ చేయగా.. ఆ వాహనంలో రూ.5.80 లక్షల నగదు, రూ. 3,86,640 విలువజేసే 64.440 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.1,12,245ల విలువజేసే 1420.83 గ్రాముల వెండి ఆభరణాలను గుర్తించారు. నగదు, ఆభరణాలను గురించి ప్రశ్నించగా.. అతడి నుంచి సరైన సమాధానం రాలేదు. ఎలాంటి పత్రాలు కూడా చూపించలేదు. దీంతో పోలీసులు నగదు, ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్టు పోలీసులు తెలిపారు.

యాచకురాలి హత్య

హత్య జరిగిన ప్రదేశంలో ఆధారాలను సేకరిస్తున్న క్లూస్ టీం

మన్సూరాబాద్, మార్చి 10: భిక్షాటన చేసుకుంటూ.. జీవనాన్ని కొనసాగిస్తున్న ఓ మహిళ రాచకొండ పోలీసు కమిషనరేట్ క్యాంపు కార్యాలయానికి కూతవేటు దూరంలో దారుణ హత్యకు గురైంది. ఆమెతో పాటు భిక్షాటన చేసుకునే వ్యక్తే హత్య చేసి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటన ఎల్బీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. రాచకొండ పోలీసు కమిషనరేట్ క్యాంపు కార్యాలయం సమీపంలోని ఎల్బీనగర్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పక్కనే ఉన్న ఈ చలాన్ కాంపౌండింగ్ బూత్ వద్ద గుర్తు తెలియని ఓ మహిళ (35) దారుణ హత్యకు గురైనట్లు ఆదివారం ఉదయం పోలీసులకు సమాచారం అందింది. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. సదరు మహిళ అల్కాపురి చౌరస్తా నుంచి రాక్‌టౌన్ కాలనీకి వెళ్లే మార్గంలో ప్రతిరోజూ భిక్షాటన చేసుకునే మహిళగా గుర్తించారు. మహిళను దారుణంగా కత్తితో గొంతు కోసి హత్య చేశారు. ఆ మహిళతోనే ఉండే భిక్షాటన చేసే బసంత్ ఈ హత్య చేసి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. ప్రతిరోజూ వీరిద్దరూ ఎల్బీనగర్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పక్కనే ఉన్న ఈ చలాన్ కాంపౌండింగ్ బూత్ వద్ద నిద్రిస్తుంటారని పోలీసుల విచారణలో తేలింది. ఆదివారం తెల్లవారు జామున ఈ హత్య జరిగి ఉంటుందని పోలీసులు తెలిపారు. హత్య చేసిన వ్యక్తి కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఓ వ్యక్తి ఉదయం 6 గంటల సమయంలో రక్తం అంటిన మరకలతో వచ్చి.. సాయినగర్ కాలనీ రోడ్డు నం. 1 సమీపంలో ఉన్న సిల్వర్ ప్లేట్ హోటల్ వద్ద టీతాగి వెళ్లినట్లు కొందరు స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. హత్య చేసిన వ్యక్తిని గుర్తించేందుకు పోలీసులు డాగ్ స్క్వాడ్, క్లూస్ టీంను రప్పించి.. ఆధారాలను సేకరించారు. హత్య జరిగిన కొద్ది దూరంలోనే మహిళ గొంతును కోసేందుకు ఉపయోగించిన కత్తిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని పట్టుకునేందుకు ఆరు టీమ్‌లను ఎల్బీనగర్ పోలీసులు ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా.. స్థానికులు ఇచ్చిన సమాచారంతో హత్య చేసిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలిసింది. హత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖాన మార్చురీకి తరలించారు.

ఇంజినీరింగ్ విద్యార్థికి బ్లాక్ మెయిల్

బంజారాహిల్స్, మార్చి 10: ఫేస్‌బుక్‌లో పరిచయమైన గుర్తు తెలియని వ్యక్తి ఓ యువకుడిని బ్లాక్ మెయిల్ చేయడంతో పాటు మొబైల్ ఫోన్, డబ్బులు లాక్కుని పారిపోయాడు. ఈ ఘటన జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. తుర్కయాంజల్‌లో నివాసముంటున్న యువకుడు (20) బీటెక్ రెండో సంవత్సరం చదువుతున్నాడు. ఈ నెల 6న ఫేస్‌బుక్ ద్వారా గుర్తు తెలియని ఓ వ్యక్తితో పరిచయం ఏర్పడింది. మూడు రోజుల పాటు వాట్సాప్ ద్వారా చాటింగ్ చేసుకున్న వీరిద్దరూ కలుసుకోవాలని నిర్ణయించుకున్నారు. శనివారం జూబ్లీహిల్స్‌లోని వెంకటగిరి వద్దకు రావాలని చెప్పడంతో.. ఆ యువకుడు అక్కడికి వచ్చాడు. కొద్ది సేపటి తర్వాత అక్కడికి వచ్చిన గుర్తు తెలియని వ్యక్తి.. కొంతదూరం తీసుకువెళ్లి బెదిరింపులకు పాల్పడ్డాడు. నీ సంగతి అందరికీ చెబుతానంటూ బెదిరించడంతో పాటు మొబైల్ ఫోన్, రూ.4,600 నగదు లాక్కుని పారిపోయాడు. ఈ మేరకు బాధితుడు ఆదివారం జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. ఐపీసీ 384 సెక్షన్ కింద కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

ప్లాట్‌ఫారంపై వృద్ధుడి మృతి

కాచిగూడ, మార్చి 10: అనారోగ్యంతో రైల్వే స్టేషన్‌లో గుర్తు తెలియని ఓ వృద్ధుడు మృతి చెందాడు. ఈ ఘటన కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. రైల్వే పోలీసుల కథనం ప్రకారం.. శివరాంపల్లి రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫారం-2 చివరిలో గుర్తు తెలియని ఓ వృద్ధుడు (65)అనారోగ్యంతో బాధపడుతూ శనివారం రాత్రి మృతి చెందాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ఉస్మానియా దవాఖానకు తరలించారు. మృతుడి ఒంటిపై ఆకుపచ్చ రంగు చొ